


## బడుగుబలహీన వర్గాల జీవితాల్లో వెలుగులుః మంత్రి జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట ఫిబ్రవరి 20 మనం ప్రతినిధిః** పేద బడుగుబలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలఋయంలో షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నియోజకవర్గ స్థాయి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారులకు చేరడమే సిఎం కేసిఆర్ లక్ష్యమని తెలిపారు. సమాజంలో అనేక అంతరాలు నిచ్చేన మెట్లవలే ఉన్నాయని సాంఘిక అసమానతలు ఒక రోజుల్లో పోయేవి కావని అందుకోసం అంతరాలను తొలగించేందుకు సిఎం కేసిఆర్ కంకణ బద్దుడై దళిత కుటుంబాలకు రూ. 10 ల క్షలను ఇస్తున్నాడని, స్వరాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆర్థిక స్థితిగతి ఎంతో మెరుగు పడిందని, ఆకలి దరిద్రం, ఆత్మహత్యలు తెలంగాణ నుండి లేవని, దీనికి గర్వంగా చెప్పుకునే విధంగా రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్‌ను గౌరవించని పార్టీ బిజేపి అని, పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం లబ్దిదారులకు మంత్రి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి ధయానందరాణి, జడ్పీవైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఎంపిపిలు బీరవోలు రవీందర్‌రెడ్డి, నెమ్మాది బిక్షం, జడ్పీటిసిలు జీడీ బిక్షం, సంజీవనాయక్, మామిడి అనిత, కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య, అభినయ్, భరత్‌మహజన్, శ్రీనివాస్, కమిషనర్ రామాంజుల రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## పార్టీలకు అతీతంగా శ్రీనివాసరావు శతజయంతి వేడుకలు

### – పీవీ మాదిరిగా చకిలం నిస్వార్థ రాజకీయాలకు ఆదర్శం ః పీవీ ప్రభాకర్ రావు

**నల్లగొండ, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి):** దివంగత సర్దార్ శ్రీనివాసరావు పంతులు జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలో పట్టణంలోని రామగిరి సెంటర్లో శ్రీనివాసరావు విగ్రహం వద్ద ఆయన తనయుడులు బీఆర్ఎస్ నేత చకిలం అనిల్ కుమార్,సునీల్ కుమార్ ల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శతజయంతి వేడుకలను పేదోడి గుండెచప్పుడు బడుగుల గొంతుక సర్దార్ చకిలం శ్రీనివాసరావు అనే నినాదంతో రామగిరి సెంటర్లో అభిమానులు పార్టీలకు అతీతంగా పాల్గొని నినాదాలతో మారు మోగించారు. ఈ సభకు దివంగత ప్రధాని పీవీ నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు సభకు ముఖ్య అతిథిగా హాజరై తన తండ్రి పీవీ నరసింహారావు తో చకిలం శ్రీనివాసరావుకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.రాజకీయాల్లో వారసుల అవ్వ నడుస్తున్న ఈ కాలంలో చకిలం తనయుడు అనిల్ కుమార్ కు ఇప్పటిదాకా సరైన గుర్తింపు దక్కలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పదవులు అనిల్ ను వెతుక్కుంటూ వస్తాయని ఆకాంక్షించారు. సభ నిర్వహకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ డబ్బుంటేనే రాజకీయాలు పదవులు అన్నట్లుగా నేడు పరిస్థితులు మారిపోవడం దురదృష్టకరమన్నారు. వారసుడుగా రాజకీయ పోరాట స్ఫూర్తితో జిల్లా ప్రజల కోసం పోరాడాలని నిర్ణయించుకున్నామన్నారు. మ సహనం ఇంకా పరీక్షించోద్దని కొందరు మేము చేసింది రాజకీయం అనుకుంటున్నారని మీము మొదలుపెడితే మీరు తట్టుకోలేరంటూ పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీలోని తన ప్రత్యర్థులను హెచ్చరించారు. సభకు జనం రాకుండా నియోజకవర్గ అధికార పార్టీ నాయకులు తెరవెనుక ప్రయత్నాలతో అడ్డుపడినప్పటికీ సభ విజయవంతం కావడం అనిల్ వర్గీల్లో ఉత్సాహం నింపింది.ఈ కార్యక్రమంలో నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కౌన్సిలర్లు యమా కవితా దయాకర్, బసీరుద్దీన్, రాపోల్ దత్త గణేష్, తిరునగరి భార్గవ్, సయ్యద్ ఫిరోజ్, రంజిత్ కుమార్, సయ్యద్ అప్రోజ్,కన్నారావు, నరసింహారావు, రమేష్, చకిలం యాదగిరి రావు, శ్రీ ను లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.




# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 21 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 5


## యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, ఫిబ్రవరి20(మనం న్యూస్)ః** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కాన్ఫరెన్సు హాలులో డిప్యూటి పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులతో మంగళవారం నుండి ప్రారంభమయ్యే శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, బందోబస్తు చర్యలను ఆమె సమీక్షించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవస్థానం పునర్నిర్మాణం తరువాత జరిగే మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి నేటి నుండి మార్చి 3వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు, ప్రముఖులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా 27న ఎదుర్కోలు ఉత్సవం, 28న కల్యాణం, మార్చి 1న దివ్య విమాన రథోత్సవం కార్యక్రమాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్య చర్యలు పక్కాగా నిర్వహించాలని, నిర్విరామంగా త్రాగునీరు పంపింగ్ చర్యలు చేపట్టాలని, విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అదనపు బస్సుల సౌకర్యం కల్పించాలని, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ స్టాల్స్ ఏర్పాటుచేయాలని, 104,108వాహనాలను అందుబాటులో ఉంచాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు, వైద్య సిబ్బందితో సిద్దంగా ఉండాలని ఆదేశించారు. డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సంధర్భంగా భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి ఏసిపి చంద్రయ్య, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు, రోడ్లు భవనాలు అధికారి శంకరయ్య, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరచారి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమీషనర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ రామునాయక్, ట్రాఫిక్ సిఐ శివశంకర్, సిఐ సైదులు, అధికారులు పాల్గొన్నారు.

## దేహదారుడ్య పరీక్షల్లో 296 మంది అభ్యర్థులు అర్హత ః ఎస్‌పి



**నల్లగొండ, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి) :** నేడు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం నందు పోలీస్ కానిస్టేబుల్/యస్.ఐ దేహదారుడ్య పరీక్షలను జిల్లా ఎస్పీ పర్యవేక్షనలో మొత్తం 1224 మంది అభ్యర్థులకు గాను, 1062 మంది అభ్యర్థులు హాజరు అయినారు, వీరిలో 296 మంది అభ్యర్థులు (ఫిజికల్ టెస్టు) దేహదారుడ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. 162 మంది అభ్యర్థులు గైరాజరైనారని అన్నారు.

**భూ సమస్యలను శాంతి భద్రతల సమస్యలుగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పిర్యాదుదారులు వివిధ సమస్యల పైన వచ్చిన దాదాపు 20 పిర్యాదులు జిల్లా యస్.పి గారు స్వీకరించి బాధితుల సమస్యల పైన సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలి అని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉండాలి అని అన్నారు.ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా భూ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని, ఏదైనా సివిల్ వివాదాలకు సంబంధించినవి కోర్టులోనే పరిష్కరించుకోవల్సిందిగా సూచించారు. అలా అని భూ సమస్యలను శాంతి భద్రతల సమస్యలుగా చేస్తే చర్యలు తప్పవని అన్నారు. అధికారులు బాధితుల తరుపున నిలబడి కచ్చితంగా న్యాయం జరిగే విధంగా చేయాలి అని, చట్టవ్యతిరేకంగ వ్యవహారిస్తూ శాంతి భద్రతలను భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహిరించాలని అధికారులను ఆదేశించారు.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

## – నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కేతేపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్):** సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం కేతపల్లి మండలం బొప్పారం గ్రామంలో సర్పంచ్ కర్ర ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కుంభం శివయ్య, నీలం మల్లయ్య, సైది రెడ్డి, వీరయ్య, సైదులు, సతీష్ మల్లయ్య, నిదుర రమేష్, సన్నాయిలా సోమయ్య, పాపి రెడ్డి,నాగ మల్లేష్,జాంపంగి శ్రీను తదితరులు ఉన్నారు.

# ఉపసర్పంచ్‌గా ఆడెపు సైదులు ఎన్నిక



**మునుగోడు, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామపంచాయతీ నూతన ఉపసర్పచ్ గా ఆడేపు సైదులు ఏక గ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎంపీడీవో జానయ్య తెలిపారు. గ్రామ పచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో 8 మంది వార్డు సభ్యుల గాను ఆరుగురు వార్డు సభ్యులు,సర్పంచ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ రెడ్డి, సర్పంచ్ బొజ్జ సుజాత,వార్డు సభ్యులు బూడిద భారతమ్మ, ఈరటి రేణుక,వర్కాల నరేందర్,వర్జాల రాంబాబు,బాకీ శ్యామల,పంచాయతీ కార్యదర్శి బండ లింగస్వామి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన

**వేములపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలోని కిరాణా దుకాణాల వద్ద భిక్షాటన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులుగా ప్రతిరోజు గ్రామ సేవ చేస్తూ నెలసరి జీతాలు అందుతాయని వేచి చూస్తున్నా ,గత నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని వాపోయారు. చాలీచాలని జీతాలతో చేస్తున్న వేతనాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీలు ఉద్యోగులను వేతనాలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి ఉదయ్ కుమార్, ఎం రీగన్, శాంతి కుమార్ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజన బియ్యం నాణ్యత గల బియ్యాన్ని అందించాలి

## – ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్



**దేవరకొండ, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) లో మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం విద్యార్థులతో మాట్లాడడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాలల్లో పౌష్టికాహారము అందక అర్ధాకలితో అలమటిస్తున్నా కడుపు మార్చుకుంటున్నారని ఆవేదనం వ్యక్తం చేశారు.విద్యార్థుల కు అందించే మధ్యాహ్నం భోజన బియ్యం నాణ్యత గల బియ్యాన్ని అందించాలని, అదేవిదంగా వంట వారి బిల్లులు రాక మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద బడుగు బలహీన వర్గాలకు విద్యార్థులకు ఒకపూట భోజనంపై దృష్టి సారించి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు లేని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ నాయకులు సుభాన్,రాహుల్, రేవతి,నవ్య,అఖిల,శోభ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతి రథానికి ఘన స్వాగతం

## – బాంబీనో పరిశ్రమ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ..

## – పాల్గొన్న ఎంపీపీ సుధాకర్ గౌడ్ , జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి..





**బీబీనగర్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** యాదాద్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా హైదరాబాద్(భర్కత్ పుర) నుంచి ప్రారంభమైన అఖండ జ్యోతి రథం సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కొండమడుగు మెట్టు, బీబీనగర్ లో కాసుల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా రథయాత్రలో పాల్గొన్న భక్తులకు బాంబీనో పరిశ్రమ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, సర్పంచులు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కడెం లతారాజేష్ బాబు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, ఉపసర్పంచులు దస్తగిరి, రంగ కృష్ణవేణిగోపాల్ గౌడ్, బాంబీనో పరిశ్రమ హెచ్ఆర్ రఫీ, నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, చింతల సుదర్శన్ రెడ్డి, సంకూరి నాగరాజు, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, కాసుల సత్తయ్య, సోమ ముత్యాలు, బొర్ర లింగారెడ్డి, చీర ఐలయ్య, దేశం శ్రీనివాస్ గౌడ్, పంజాల రమేష్ గౌడ్, మంగ అశోక్, మోయిన్, ఎలుగుల నరెందర్, కాసుల నరేష్, నర్సింహారెడ్డి, ఆముదాల శ్రీధర్ గౌడ్, ఇస్తారి, బింగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరముంది

## – మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



**హాలియా, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇబ్రహీంపేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జానారెడ్డి హాజరయ్యారు గ్రామ ప్రజలు ఆయనకు పూలతో బ్రహ్మరథం పట్టారు అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే ఉన్నాయి, ఇప్పటి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి, ఇంతవరకు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలు లేవన్నారు. ఇంటికొక ఉద్యోగం అని చెప్పి, నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి, ఉద్యోగాలు ఇవ్వకుండా రెండోసారి నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి, వారికి మొండిచేయి చూపాడని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఉందని, అందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జై వీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి నరేందర్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి,డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్, గడ్డంపల్లి వినయ్ రెడ్డి,పాంపాటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి, నామిని సుధాకర్, నకరేకంటి సైదులు మాదిగ, గోవిందు, గోపిశెట్టి శేఖర్, చాపల వెంకన్న,మల్లేష్, సాయి, గోపి, లాలు నాయక్, సైదులు, మహేష్, సైదాచారి, యాదయ్య, నరేష్, కోటి, సైదులు, రవి, వసంత కుమార్,బొంగరాల యేసు రాజు, సాజిద్, ఆనంద్, రామ్ రెడ్డి, రమేష్, రోశయ్య,సైదులు, అసేన్, సోమయ్య, నరేందర్,యువజన నాయకులు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలి

## – సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి) :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఈసిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి నుంచి పట్నం వరకు జరిగే గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం నల్లగొండ మండల ఎంపీడీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 7 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలు పోరాడి జీవో నెంబర్ 51 ని సాధించుకున్నారని అంతలోనే మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో కార్మికులను కట్టు బానిసలు చేసి వారికి రాని పనులు బలవంతంగా చేయిస్తూ వారి మరణాలకు కారణ మవుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ బిల్ కలెక్టర్ కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి అర్హులైన వారందరిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోయినట్లయితే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, దయానంద్, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, భీమ గాని, గణేష్ ,యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర అరుణ, పొన్న అంజయ్య, వడ్డేపల్లి యాదయ్య, సలివోదు సైదాచారి, వరికుప్పల ముత్యాలు, కృష్ణ, సంజీవ, చింతకింది భద్రయ్య, రాములు, నరసింహ పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

## – సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు..
## – బీబీనగర్‌కు చేరుకున్న గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్ర..



**బీబీనగర్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ గారితో పాటు గ్రామ పంచాయతీ యూనియన్ ఆరుగురు నాయకులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం రాత్రి బీబీనగర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతి దగ్గర గల కూడలి వద్ద సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షత వహించిన సభ కు ముఖ్య అతిథిగా హాజరైన వంగూరు రాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచకుండా ప్రభుత్వం చాకిరి చేపిస్తూ మరో వైపు జిఓ నెంబర్ 51 ని తిసుకువచ్చి మల్టిపర్పస్ విధానం అని ముద్దు పేరు పెట్టి అన్ని రకాల పనులను చేయాలని గ్రామాలలోని కార్మికుల పై ఒత్తిడి చేస్తున్నారని జిఓ 51 ని రద్దు చేయాలని అన్నారు. జిపి యూనియన్ గౌరవ అధ్యక్షుడు పాలడగు భాస్కర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి12 న పాలకుర్తి నుండి ప్రారంభమైన పాదయాత్ర ఫిబ్రవరి28 వరకు కొనసాగుతుందని ఈ లోపు ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని లేని యెడల ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పాదయాత్రలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వినోద్ కుమార్, మహేష్, గ్రామపంచాయతి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జనగామ జిల్లా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు, గ్రామపంచాయతి యూనియన్ రాష్ట్ర శ్రామిక మహిళా కన్వీనర్, పొట్ట యాదమ్మ, మండల కార్యదర్శి మంద యాదగిరి, నల్గొండ జిల్లా శ్రామిక మహిళా నాయకురాలు ప్రమీల యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, సిఐటియు నాయకులు గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, కందాడి దేవేందర్ రెడ్డి, సుధాకర్, స్వామి, అరుణ్, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

## – పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.. : ఆకట్టుకున్న సాంస్క ృతిక కార్యక్రమాలు..



**బీబీనగర్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** మండలంలోని మహదేవపూర్ గ్రామంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ముగింపు ఉత్సవాలో భాగంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, వార్డు సభ్యులు, నాయకులు ఆకుల ప్రభాకర్, రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, సంకూరి నాగరాజు, చీర ఐలయ్య, పంజాల రమేష్, పచ్చిమట్ల వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసిఆర్‌ను గద్దె దింపే సమయం ఆసన్నమైంది : సుదగాని హరిశంకర్‌గౌడ్



**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి20(మనం న్యూస్):** మండల కేంద్రంలోని పారుపల్లి గ్రామంలో జాతీయ, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ప్రజా గోస, బిజెపి భరోసా శక్తి కేంద్రం బూత్‌స్థాయి కార్నర్ మీటింగ్‌ను శక్తి కేంద్రం ఇంచార్జీ దయ్యాల కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరాలు అయినా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు చేసింది ఏమిలేదని, సీఎం కేసిఆర్ అవినీతి వరుసలో భారతదేశంలోనే మొదటి వరుసలో ఉందని అన్నారు. నిరుద్యోగభృతి, లక్షరుణమాఫీ ఏమయ్యాయని, రైతుల సమస్యలు ఇంకా తీరనేలేవని, కేసిఆర్‌ను గద్దె దింపే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, పారుపెల్లి బూత్ అధ్యక్షులు ఏలూరి మహిపాల్‌రెడ్డి, కొణతం మహేష్, పల్లెపహాడ్ బూత్ అధ్యక్షులు కొత్తపల్లి గోవర్ధన్, కల్వల వెంకటేశ్, వివిధ మోర్చల అధ్యక్ష,కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న గూడూరు నారాయణరెడ్డి



**భువనగిరి, ఫిబ్రవరి20(మనం న్యూస్):** భువనగిరి మండలం హన్మపురం గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామిని సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గూడూరు నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్‌యాదవ్, నాయకులు నాయిని గణేష్, ఎర్రబోయిన కొండల్, మేకల భాను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో 'ప్రజాగోస బిజెపి భరోసా'



**త్రిపురారం, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** ఈరోజు త్రిపురారం మండలంలో బిజెపి ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు గారు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా అనే నినాదంతో శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు అప్పులమ్మగూడెం,లోక్యతండ, కాపువారిగుడెం, పలుగు,లచ్యతండ శక్తి కేంద్రాల పరిధిలో సమావేశాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశాలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకురాలు కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి గారు పాల్గొనడం జరిగింది... శక్తి కేంద్ర ఇన్చార్జిలో నేనావత వెంకటేష్, కేతావత్ రమేష్ నాయక్ మరియు బూత్ అధ్యక్షులు స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చిట్యాల, ఫిబ్రవరి 20 (మనం న్యూస్):** వెలిమినేడు కాటం సత్తయ్య మృతదేహానికి నివాళులు అర్పించి,5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన జిల్లా నాయకుడు అంతటి పారిజాత నర్సింహా గౌడ్. వెలిమినేడు గ్రామానికి చెందిన కాటం సత్తయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ జిల్లా నాయకుడు అంతటి పారిజాత నర్సింహా గౌడ్, మృతదేహానికి సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసారు. భవిష్యత్తులో సత్తయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు వారి వెంట మాజీ బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు కాటం వెంకన్న, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య యాదవ్, ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, అంశాల సత్యనారాయణ,గోలి నరేష్,రూపని ఎల్లయ్య, రూపని వెంకటేష్ దితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేసిన నిమ్మల నవీన్‌రెడ్డి



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** మాడుగులపల్లి మండలం తోపు చర్ల గ్రామానికి చెందిన బొప్పని అంబేద్కర్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తనయుడు నల్లమోతు సిద్ధార్థ అంబేద్కర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ కుటుంబానికి బి.ఆర్. ఎస్. రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి 5000 రూపాయలు అందించారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, ఎంపీటీసీ కత్తి కనకా రెడ్డి, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, యాకోబు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏరేడ్ల అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వర్షిణి డెవలపర్స్ ప్రహరి గోడ





**మాడుగులపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో దాదాపు రెండు ఎకరాల స్మశాన వాటిక ఎస్సీ మాదిగలకు ఉండేది. మరియు రెడ్డీస్ కు కూడా ఒక ఎకరం ఉండేది , ఇట్టి స్మశాన వాటికలను వర్షిణి డెవలపార్స్ అక్రమంగా చనిపోయిన బొందలపై ప్రహరీ గోడ నిర్మించిన వర్షిణి డెవలపర్స్ పై క్రిమినల్ కేసు పెట్టి స్మశాన వాటికకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కాపాడాలని మరియు ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఆపాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇటి కార్యక్రమంలో కె.వి.పి.యస్ మండల కార్యదర్శి బొంగర్ల యల్లయ్య , పోతేపాక సాయి, దర్శనం అఖిల్ , గుడుగుంట్ల చింటు తదితరులు పాల్గొన్నారు.

